క్లుప్తంగా

ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



జనగామ: భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే ఇచ్చి సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, మిద్దపాక సిద్దులు, శ్రీను, రాజు ఉన్నారు.

నియామకం



రాజశేఖర్

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరుకు చెందిన బీజేపీ నాయకుడు దుబ్బ రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లాలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు అంకిత భావంతో పార్టీ బలోపేతం కోసం పాటుపడుతామన్నారు. తన నియామకానికి సహరించిన జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్‌రెడ్డి, కేపీఎల్ఎస్ రెడ్డి, సిరికొండ సాగర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, శివరాజ్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉపేందర్



స్టేషన్‌ఘన్‌పూర్: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని రంగరాయగూడెం గ్రామానికి చెందిన ముసిగుంపుల ఉపేందర్‌ను నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్‌లో ఉపేందర్ విలేకరులతో మాట్లాడుతూ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం సంతోషంగా ఉందని, పదవిలో నియమించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌కు, సహకరించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీపీటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక



లక్ష్మణ్‌జీ, వరప్రసాద్

దేవరుప్పుల: టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం లక్ష్మణ్‌జీ(కామారెడ్డి గూడెం), జోగు వరప్రసాద్(ధర్మగడ్డ) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి ఎస్ఎస్ రాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని ధర్మగడ్డ ఎంపీయూఎస్‌లో టీపీటీఎఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో సజ్జన్‌రావు, పి.అరుణ, వీరారెడ్డి, కార్యదర్శులుగా జె నర్సింహనాయక్, సీహెచ్ శ్రీనివాస్, పి రాజేందర్, జిల్లా కౌన్సిలర్లుగా జె రాజేంద్రకుమార్, బి రవికాంత్, కె నవీన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బి మనోహర్, పి సోమేశ్వరచారి, ఎ శౌరీలు, ఇ రమేష్, అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా ఆనంద్ ప్రసాద్, యాదగిరి, ఆడిటర్లుగా ఆంజనేయులు, లలిత ఎన్నికయినట్లు వివరించారు.

నేటినుంచి ఇంటింటా సర్వే

జఫర్‌గఢ్: నేటినుంచి ఈ నెల 28వ తేదీ వరకు మండల వ్యాప్తంగా స్థానిక సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి జువారి రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సర్వే విజయవంతానికి ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సమ్మయ్య, యాకుబ్‌పాషా, ఎండి జాఫర్, ముసలయ్య, గట్టుమల్లు, బుచయ్య పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు కృషి

దేవరుప్పుల: అభాగ్యులకు అంధత్వ నివారణకు లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని క్లబ్ మండల అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి కంటి చికిత్సలు చేయించి ఆపరేషన్ అవసరమైన ఏడుగురు వృద్ధులను హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈదునూరి వీరారెడ్డి, గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి, అశోక్‌రెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగళంపెల్లి జనార్దన్ డిమాండ్‌చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీకేఎంయూ మండల కార్యదర్శి దండుగుల అయిలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి బంటు పాండు, వెంకట్ రెడ్డి, యాదగిరి, బాల్‌రాజు పాల్గొన్నారు.

జనగామ: విజయదుర్గా మాత ఆలయంలో..



జనగామ: సరస్వతీ శిశు మందిర్‌లో..



రఘునాథపల్లి: నిడిగొండలో..



జనగామ: బంగారు ఆభరణాల అలంకరణలో వరలక్ష్మీ అమ్మవారు



భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణమాస రెండో శుక్రవారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు చేశారు. అమ్మవారి అనుగ్రహం, అష్టైశ్వర్యాలు కలగాలని లక్ష్మీమాతను వేడుకున్నారు. ఉపవాస దీక్ష చేపట్టి వరలక్ష్మీ మాతను పూజించారు. వరలక్ష్మీ ఆశీస్సులు పొందేందుకు వ్రతాన్ని ప్రతీఇంట జరుపుకున్నారు. సిరిసంపదలు, భోగభాగ్యాలు కలగాలని అమ్మవారిని కొలిచారు. పూజలకు వచ్చిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

-సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి లక్ష్మీవెంకటేశ్వరస్వామి గుడిలో..



జనగామ: బాణాపురం వెంకటేశ్వరాలయంలో..



జనగామ: సంతోషిమాత ఆలయంలో పూజ చేస్తున్న మహిళలు



స్టేషన్‌ఘన్‌పూర్: తిరుమలనాథ స్వామి ఆలయంలో ..



నర్మెట: సంతోషిమాత ఆలయంలో..



బచ్చన్నపేట: పూజ చేస్తున్న మహిళలు



దేవరుప్పుల: వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు



జనగామ: కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



జఫర్‌గఢ్: శివాలయంలో..



తరిగొప్పుల: చెన్నకేశవాలయంలో..



జనగామ: భవానీనగర్‌లోని సరస్వతి ఆలయంలో..

అటెన్షన్ ప్లీజ్



విద్యుత్తును పునరుద్ధరించరా ..?

రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్–మాదారం రహదారిలోని లక్ష్మీతండా క్రాస్‌రోడ్డు వద్ద విద్యుత్ కండక్టర్ వైరు స్తంభం నుంచి తెగి కిందపడింది. దీంతో విద్యుత్ సిబ్బంది దుర్గామాత ఆలయం, బీరప్ప ఆలయాలకు వెళ్లే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నెల రోజులు గడిచినా విద్యుత్ సరఫరా పునరుద్ధరించక పోవడంతో ఆలయాలకు వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. లైను కింద ఉన్న చెట్లు తొలగిస్తే విద్యుత్ పునరుద్ధరిస్తామని విద్యుత్ సిబ్బంది చెబుతుండగా, తమకెందుకులే అనే ధోరణిలో పంచాయతీ సిబ్బంది కాలయాపన చేస్తున్నారు.

- రఘునాథపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
ఎ.రవీందర్, ఏఈ, విద్యుత్ శాఖ, ఖిలాషాపూర్
ఫోన్‌నంబర్: 9491058648

బాలికలకు వైద్య పరీక్షలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కమల్ హాసన్ బాలికల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ ప్రమీల, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఉప్పలయ్య

లింగాలఘణపురం: కల్లుగీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 2న జిల్లా కేంద్రంలో ప్రారంభమై 18వ తేదీ సర్వాయి పాపన్న జయంతి వరకు సాగే గీతన్నల చైతన్య యాత్ర అమరుల యాదిలో భాగంగా శుక్రవారం సిరిపురం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు రాజయ్య, శ్రీనివాసు, వెంకటేశ్, ఉపేందర్, రమేష్, సమ్మయ్య, శంకరయ్య, వెంకటయ్య, రాజు, లక్ష్మినారాయణ, వీరస్వామి పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

చిల్పూరు: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గిరిజన మోర్చా, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోత్ రామకోటి నాయక్, బాల్నె శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ మధునాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో నాయబ్ తహసీల్దార్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. భీమన్న, శ్రీనివాస్, ప్రవీణ్, దిలీప్, రంజిత్‌కుమార్, రఘుపతి, రాహుల్, రమేష్, జోగులు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితానికే విస్తృత సేవలు



రఘునాథపల్లి: సమాజ హితం కోరే దిశలో లయన్స్ క్లబ్ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం విస్తృత సేవలు కొనసాగిస్తుందని క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ కొత్తపల్లి జాన్ బన్నీ అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కందుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కరీంకొండ ప్రదీప్ కుమార్, కోశాధికారిగా కోళ్ల రాజు గౌడ్‌లతో సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ సుధాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సయ్యద్ హబీబ్, రీజియన్ చైర్మన్ మర్కాల యాదిరెడ్డి, జోనల్ చేర్మెన్ కూరెళ్ల ఉపేందర్ గుప్తా, మాజీ అధ్యకులు పండి శంకర్ రెడ్డి, మంచోజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'మహిళలపై కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గు చేటు'



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కొడకండ్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని జీర్ణించుకోలేక మహిళలపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్లా, భిక్షపతి, శ్రీవర్ధ, రవిందర్, సునీల్‌రెడ్డి హరగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

తరిగొప్పుల: ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా మహిళలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనుకయ్య ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్, కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పండుగ కనుకయ్య, బ్రుంగి శివకుమార్, దామెర లూకా, పోషయ్య,థామస్,తల రవి, అరుణ్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, అంజిరెడ్డి, మైఖేల్, పోషిరెడ్డి, కొంరెల్లి, డానియేల్ పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం



ప్రసాద్‌ను సన్మానిస్తున్న రవీందర్‌రావు

లింగాలఘణపురం: ఐదేళ్లుగా సామాజిక రంగంలో నెల్లుట్ల ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని డాక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం రాత్రి నెల్లుట్ల శివారు శ్రీనివాసనగర్ కాలనీలో నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నెల్లుట్ల రవీందర్‌రావు ఇంట్లో ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ నెల్లుట్ల రవీందర్‌రావు ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక సేవలు అందిస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సుమారు 20 మంది ఆయా రంగాల ప్రముఖులను రవీందర్‌రావు సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుగుణాకర్ రావు, పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆడెపు రవి, ప్రసిద్ధ గాయకుడు రహమాన్, కొలిపాక బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థినుల ఎంపిక



నవ్యశ్రీ సింధూజ

కొడకండ్ల: జాతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి నూతన ఆవిష్కరణలో భాగస్వామ్యం పొందేందుకోసం ప్రవేశ పెట్టిన జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌నకు మండలకేంద్రానికి చెందిన టీజీఆర్ఎస్‌జేసీ విద్యార్థినులు డి.నవ్యశ్రీ, ఎం.సింధూజ అర్హత సాధించారు. వారికి ప్రతీ ఏటా రూ.80వేలను కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

విద్యుత్ అధికారుల 'పొలంబాట'

జనగామ రూరల్: పొలాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకే వ్యవసాయ అధికారుల పొలంబాట కార్యక్రమమని ఏఈ కనకయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెంబర్తి గ్రామంలోని రైతు క్షేత్రంలో పర్యటించి అన్నదాతలకు విద్యుత్ నిర్వహణలో జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

లైన్‌మన్‌గా పదోన్నతి

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ సంస్థలో జూనియర్ లైన్‌మన్‌గా పని చేస్తున్న పరశురాములు అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందారు. శుక్రవారం ఆయనకు పదోన్నతి పత్రాలను ఏఈ రాజ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పరశురాములుకు పలువురు అభినందనలు తెలిపారు.

పద్మశాలీలు ఐక్యతను చాటాలి

చిల్పూరు: సమస్యల పరిష్కారం కోసం పద్మశాలీలు ఐక్యతను చాటాలని సంఘం మండల బాధ్యులు బత్తుల రాజన్‌బాబు, పేరాల రాజమౌళి పిలుపునిచ్చారు. ఈ నెల 18న జరిగే సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికలో బరిలో ఉన్న బూర మల్లేషం రాట్నం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



శ్రీహరి(ఫైల్)

నర్మెట: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలకేంద్రానికి చెందిన దేవులపల్లి శ్రీహరి (60) జనగామలో డ్యాక్యుమెంట్ రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో ఈనెల 13న జనగామ నుంచి ద్విచక్రవాహనంపై నర్మెటకు వస్తున్నక్రమంలో హన్మంతాపూర్ సమీపంలో కన్నెబోయినగూడేనికి చెందిన ధరావత్ లవన్ ఆటో ట్రాలీని నిర్లక్ష్యంగా నడుపుతూ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో శ్రీహరి తలకు బలమైన గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు వివాహితులైన కూతుళ్లు ఉన్నారు. మృతుడి అల్లుడు పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నైనాల నగేష్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

బచ్చన్నపేట: ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజ్ వైరు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతుకు గాయాలైన సంఘటన మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామ రైతులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో ఎస్ఎస్–2 ట్రాన్స్‌ఫార్మర్‌పై ఫ్యూజ్ వైరు పోవడంతో రైతులు లైన్‌మన్ కర్ణాకర్‌కు ఫోన్ చేస్తే రాలేదు. దీంతో రైతు రెడ్డబోయిన సత్యనారాయణ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఫ్యూజ్ వేయడానికి ఎక్కి విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. గమనించిన తోటి రైతులు సత్యనారాయణను ఆస్పత్రికి తరలించారు. ట్రాన్స్‌ఫార్మర్లపై ఫ్యూజ్ వైరు పోతే ట్రాన్స్‌కో అధికారులు స్పందించడం లేదని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

జఫర్‌గఢ్: వరి నాట్లు వేసేందుకు పొలంలో బురద గొర్రు తోలుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని కోనాయిచలం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు సొంటిరెడ్డి మల్లారెడ్డి తన పొలంలో వరి నాట్లు వేసేందుకు బురదగొర్రు తొలుతుండగా ప్రమాదవశాత్తు ఎద్దు విద్యుదాఘాతానికి గురై పొలంలో పడిపోయింది. దీంతో మల్లారెడ్డి దుక్కిటెద్దును కాపాడేందుకు ప్రయత్నించగా అతనూ విద్యుత్ షాక్‌కు గురై స్వల్పంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పొలానికి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయినప్పటికీ అప్పటికే ఎద్దు మృతి చెందిందని వారు తెలిపారు. సుమారు రూ.80 వేల విలువ చేసే ఎద్దు మృతి చెందిందని ప్రభుత్వ పరంగా పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

జీపీఎఫ్ చెల్లించాలి

చిల్పూరు: ప్రభుత్వ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్ వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయీస్ కమిటీ మెంబర్లు ఇంద్రసేనారెడ్డి, విజేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే చెల్లించక పోతే కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు.


బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మండల మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి తల్లి లచ్చమ్మ ఇటీవల మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేశ్, కాంగ్రెస్ యువజన విభాగం పాలకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనే మహేందర్‌రెడ్డి వేర్వేరుగా పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోనెల రాజయ్య తల్లి బక్కమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఎస్ఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు నీల శ్రీధర్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.

ఆర్థికసాయం



చిల్పూరు: కొండాపూర్ గ్రామానికి చెందిన మోతె వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం 2008–09 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యంతో పాటు ఆర్థికసాయం అందజేశారు.

గంగాపూర్‌లో..

బచ్చన్నపేట: గంగాపూర్‌లో దండెం విజయ మృతి చెందింది. కాగా, శుక్రవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు జిల్లెల్ల దయాకర్‌రెడ్డి పరామర్శించి రూ. 5వేల సాయం అందజేశారు.

బ్రహ్మోత్సవాలకు దాతల విరాళం




విరాళాలు అందజేస్తున్న దాతలు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలలో నిర్మించిన భక్త మార్కండేయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు దాతలు విరాళాలు అందజేయడం అభినందనీయమని పద్మశాలి సంఘం బాధ్యులు పేరాల రాజమౌళి, బత్తుల రాజన్‌బాబులు అన్నారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల కోసం గ్రామంలో విరాళాల సేకరణ చేపట్టగా పోలీస్ కానిస్టేబుల్ ఆమంచ రాజేశ్వరరావు–సౌమ్య దంపతులు రూ. 20,116, డాక్టర్ పేరాల చంద్రమౌళి–లక్ష్మి రూ. 20,116 డాక్టర వడ్డేపల్లి యుగందర్ దంపతులు రూ.10,016, కూరపాటి లింగమూర్తి–మమత రూ. 10 వేలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పేరాల చంద్రమౌళి, కుమారస్వామి, మంద రాజమౌళి, రఘునాద్, రాజు, యుగందర్, నారాయణ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని స్థానిక సీఐ జి.వేణు అన్నారు. సీఐ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపిన వారి వెహికిల్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వినయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అభివృద్ధికి విద్యే ప్రధానం



మాట్లాడుతున్న శ్రీనివాస్

జనగామ రూరల్: చదువుతోనే వ్యక్తుల అభివృద్ధి సాధ్యమని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప అన్నారు. శుక్రవారం కౌండిన్య పరపతి సంఘం అధ్యక్షుడు కుర్రె ముల యాదగిరి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం 2023–24 టెన్త్ బ్యాచ్‌లో 10/10 జీపీఏ సాధించిన గౌడ విద్యార్థులకు జ్ఞాపికతోపాటు పారితోషికాన్ని అందజేశారు. అలాగే ఇటీవల ఉద్యోగ పదోన్నతి పొందిన సంఘం సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో కన్న పరశురాములు, రాంప్రసాద్, పెద్ది వెంకట నారాయణ గౌడ్, మెకపోతుల ఆంజనేయులు, అంబటి రాజయ్య, వి.విజయకుమార్, రమేశ్ పాల్గొన్నారు.